# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

మన రాష్ట్రం మన పత్రిక

ఆదివారం SUNDAY 6.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 102 ‖ వెల (Price) రూ.8.00 | తదియ

ఆదివారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-01. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: తదియ ఉదయం 7-50 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: విశాఖ రాత్రి 12-11 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-34 నుంచి మర్నాడు ఉదయం 6-19 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-30 నుంచి సాయంత్రం 5-59 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-24 నుంచి సాయంత్రం 5-12 వరకు. అమృతకాలం: పగలు 2-25 నుంచి సాయంత్రం 4-11 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## 75 ఏండ్లుగా నిత్య పోరాటం



సవాళ్లున్నా సాంకేతిక సాయంతో ఇజ్రాయెల్ ముందడుగు
ఎడారుల్లో వ్యవసాయం..
పౌరులందరికీ యుద్ధ నైపుణ్యంలో శిక్షణ
› 8

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..






# ఏపీ దొంగ దెబ్బ

## రహస్యంగా రాయలసీమ ఎత్తిపోతల పనులు




**ఎన్జీటీ ఆదేశాలు బేఖాతర్**

- శ్రీశైలం రిజర్వాయర్ డెడ్‌స్టోరేజీలోనూ బ్యాక్‌వాటర్ తరలించేలా ప్రణాళిక
- 100 అడుగుల లోతు 150 అడుగుల వెడల్పుతో 18 కిలోమీటర్ల భారీ కాల్వకు ప్లాన్
- ఏపీ వైపు ఐదు కిలోమీటర్ల తవ్వకం పూర్తి.. 3,825 కోట్ల ఖర్చుతో ఎత్తిపోతలు

- 111 టీఎంసీలు తరలించే ప్రతిపాదన
- పోతిరెడ్డిపాడుపై సిద్ధమైన మరో కాల్వ
- ఇకపై నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎడారే
- నల్లగొండ, పాలమూరులో శాశ్వత కరువే
- 'రాయలసీమ'ను తీవ్రంగా వ్యతిరేకించి బీఆర్‌ఎస్ సర్కారు న్యాయపోరాటం
- ఏపీలో చంద్రబాబు రాకతో పెరిగిన వేగం
- రేవంత్ మౌనంతో తెలంగాణకు అన్యాయం

(నీంకార్ వెంకటేశ్వర్‌రావు)

మహబూబ్‌నగర్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కృష్ణానది నీటిని అక్రమంగా తరలించేందుకు ఏపీ స్కెచ్ వేసింది. కృష్ణానదిని చెరబట్టి 100 అడుగుల లోతు 150 అడుగుల వెడల్పుతో ఏకంగా 18 కిలోమీటర్ల భారీ కాల్వ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పథకం రచిస్తున్నది. శ్రీశైలం రిజర్వాయర్ డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ బ్యాక్‌వాటర్‌ను పూర్తి స్థాయిలో తరలించుకుపోయేలా రూ.3,825 కోట్లు ఖర్చు చేసి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇదే జరిగితే నాగార్జునసాగర్‌కు చుక్కనీరు కూడా వెళ్లే పరిస్థితి ఉండదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర ముప్పుతో పాటు తెలంగాణకు కృష్ణా నది నీళ్లు ఇక గగనమే అని అనిపిస్తున్నది. నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం పోతులమడుగు గ్రామ సమీపంలో నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని 'నమస్తే తెలంగాణ' బృందం పరిశీలించింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సంగమేశ్వర ఆలయం సమీపం నుంచి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తవ్వుతున్న కాల్వ ప్రాంతాన్ని పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.3,825 కోట్ల వ్యయంతో › 10వ పేజీలో



పిట్టల రాజు



కాట్రేవుల సాంబమూర్తి

# ముగ్గురు రైతుల విషాదాంతం



- సరైన దిగుబడులు రాక ఆందోళన
- అప్పులు తీర్చేమార్గం లేక ఆవేదన
- పురుగుల మందు తాగి బలవన్మరణం
- జనగామ, హనుమకొండ జిల్లాల్లో విషాదం
- రుణమాఫీ కాక పాలమూరులో ఆగిన రైతు గుండె

చిల్పూరు/ఆత్మకూరు/నవాబ్‌పేట, అక్టోబర్ 5: పంట దిగుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఇద్దరు రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలు జనగామ, హనుమకొండ జిల్లాల్లో విషాదం నింపాయి. కాగా రుణమాఫీ కాలేదన్న దిగులుతో పాలమూరు జిల్లాలో మరో రైతు గుండె ఆగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా.. జనగామ జిల్లా చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన రైతు పిట్టల రాజు(38) తనకున్న 1.3 ఎకరాల్లో వరి వేయగా మరో ఎకరన్నర భూమిని కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. ఈ క్రమంలో తన వ్యవసాయ › 10వ పేజీలో



కందుకూరు రైతు ధర్నాలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీమంత్రులు సబితారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ వాణీదేవి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, క్యామ మల్లేశ్ తదితరులు

# ఢిల్లీకి డబ్బుల మూటలకే మూసీ

- మూసీ గబ్బంతా సీఎం, మంత్రుల నోట్లోనే
- సుందరీకరణ పేరిట పక్కాగా లూటిఫికేషన్
- రైతుల శక్తి ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఎంత?
- దేవుళ్లందరిపైనా ఒట్టేసి మోసం చేసిండు
- రుణమాఫీ, రైతుభరోసా ఎగ్గొట్టిన ఘనుడు
- మోదీనే ఎదిరించినం.. చిట్టినాయుడోలెక్కా?
- కందుకూరు రైతు ధర్నాలో కేటీఆర్ నిప్పులు

> **సబితమ్మ, వారి ముగ్గురు కొడుకులకు ఫాంహౌస్‌లు ఉన్నయని రేవంత్ అబద్ధాలు చెప్తున్నడు. నిజంగా వారికి ఫాంహౌస్‌లుంటే కూల్చివేయించేందుకు మేమే సిద్ధంగ ఉన్నం. నీ కడుపు చల్లబడాలంటే పెద్దోళ్ల ఇండ్లను కూల్చండి.. అంతేగాని పేదల ఇండ్లపైకి బుల్డోజర్లు పంపద్దు.** - కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): 'కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చిండ్రు.. ఇది బ్యూటిఫికేషన్ ప్రాజెక్టు కాదు..పక్కా లూటిఫికేషన్ ప్రాజెక్టు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతల నోళ్లలోనే ఉన్నది' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ప్రమాణస్వీకారం చేసిన వెంటనే డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని, ఆ ఫైల్‌పైనే మొదటి సంతకం చేస్తానని గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి, అధికారం చేపట్టి పదినెలలైనా నెరవేర్చకుండా మోసం › 2వ పేజీలో



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని మార్కెట్ యార్డుకు ఆనుకుని ఉన్న స్థలంలో నిర్మిస్తున్న ఇంటిని అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న స్థానికులు

## రాజీవ్ గాంధీకి.. రేవంత్ ద్రోహం!

- పట్టణ స్థానిక సంస్థల బలోపేతానికి రాజీవ్ తపన
- అధికారాలు కాలరాసేందుకు రేవంత్ తహతహ › 2
- జీహెచ్‌ఎంసీ అధికారాలు ఇక హైడ్రా చేతికి..
- బదలాయిస్తూ గెజిట్ విడుదల
- రాజీవ్ ఊపిరిపోస్తే.. రేవంత్ చావుదెబ్బ : కాంగ్రెస్ సీనియర్లు

## ఇందూరులో నిడ్రా

- హైడ్రా తరహాలో ఏర్పాటు › 2
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

# బఫర్ జోన్‌కూ బుల్డోజర్!

- 'మూసీ' ప్రజలపై మరో పిడుగు
- స్పష్టతనిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఎఫ్‌ఆర్‌ఎల్ నుంచి ఇరువైపులా 30 మీటర్ల వరకు బఫర్‌జోన్
- కూలనున్న పలు అపార్ట్‌మెంట్లు, అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ): ఖుల్లం ఖుల్లా... మూసీ పరీవాహక ప్రాంత ప్రజల భవిష్యత్తు తేలిపోయింది. ఇప్పటిదాకా కేవలం రివర్ బెడ్ ఇండ్ల కూల్చివేతనే అంటూ కాస్తోకూస్తో ఊపిరి పీల్చుకుంటున్న పరీవాహక ప్రాంత ప్రజలపై సాక్షాత్తూ సీఎం రేవంత్‌రెడ్డి మరో పిడుగు వేశారు. రివర్ బెడ్, ఎఫ్‌ఆర్‌ఎల్.. కాదు ఏకంగా బఫర్‌జోన్ దాకా విస్తరణ చేపడతామని ప్రకటించారు. రెండు రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు దీనిపై స్పష్టత ఇచ్చారు. మూసీకి రెండు వైపులా బఫర్‌జోన్ దాకా ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని అధికారికంగానే చెప్పారు. అంటే ఎంఆర్‌డీసీఎల్ (మూసీ రివర్‌ఫ్రంట్ › 2వ పేజీలో

# బోనస్‌కు 'కొలతల' కొర్రీ!



- కొలత ప్రామాణికంగానే సన్నాలకు బోనస్
- ప్రత్యేక పరికరాలను తెప్పించిన సివిల్ సప్లై
- 10 వేల క్యాలిపర్స్ పరికరాల కొనుగోలు
- క్యాలిపర్స్‌తో గింజ పొడవు, వెడల్పు లెక్కింపు
- కొలతల ప్రకారం ఉంటేనే సన్నాలుగా లెక్క
- వాటికే 500 బోనస్.. తేడావస్తే సున్నా
- 33 రకాలు సన్నాలుగా ప్రభుత్వ ప్రకటన
- అలాంటప్పుడు మళ్లీ కొలతలెందుకన్న ప్రశ్న
- బోనస్‌ను బురిడీ కొట్టించేందుకేనా?

**రైతన్నలూ.. సన్న వడ్లు పట్టుకొని పోయి సర్కారుకు అమ్మాలని చూస్తున్నరా? అమ్మితే రూ.500 బోనస్ వస్తదని తెగ ఆశపడుతున్నరా? సన్న వడ్లే తెచ్చారో, లేదో మీరు చెప్తేనో, చూసినోళ్లు చెప్తేనో, కండ్ల ముందు కనిపిస్తేనో సరిపోదండోయ్. సర్కారోళ్లే ఓ బియ్యపు గింజను తీసుకొని దాని పొడవెంత? వెడల్పెంత? అని కొలుస్తరు. వాళ్ల లెక్క సరిపోతేనే మీరు పండించింది సన్న వడ్లేనని సర్టిఫికెట్ ఇస్తరు. కొంచెం పొడవు ఎక్కువైనా, గింజ అడ్డంగా పెరిగినా బోనస్‌పై ఆశ వదులుకోవాల్సిందే!**

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామంటూ ప్రకటించిన ప్రభుత్వం.. లోలోపల మాత్రం కోతలు పెట్టేందుకు సిద్ధమవుతున్నది. బోనస్‌ను ఎగ్గొట్టేందుకు 'కొలత'ల పేరుతో కొర్రీలకు రంగం సిద్ధం చేసింది. కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన ధాన్యం సన్నదా? దొడ్డుదా; తేల్చేందుకు పౌరసరఫరాల సంస్థ ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తున్నది. ఈ పరికరంతో ధాన్యం కొలతలు వేసి.. నిబంధనల ప్రకారం కొలతలు ఉంటే ఆ ధాన్యాన్ని సన్న ధాన్యంగా › 7వ పేజీలో